పెవిలియన్‌లో విజిటర్సు గాలరీ జనంతో నిండి పోయింది. కుడిచేతి వైపు గర్ల్ స్టూడెంట్సు, ఎడంచేతివైపు నాటీబోయ్ స్టూడెంట్సు. రెండు టీముల ప్లేయర్స్ పరస్పరం కరచాలనాలు చేసు కున్నారు.



అంపైర్ టాస్ వేసేడు. మొదటిసారి బ్యాటింగ్ ఛాన్స్ మెడికల్ కాలేజీ టీముకు వచ్చింది. ఓపెనింగ్ బాట్స్‌మెన్‌గా ఆనంద్, రాజులు, వికెట్ కేసి నడిచారు - అర్ట్స్ కాలేజీ టీమ్ ఫీల్డర్స్‌గా తమ తమ పొజిషన్లు తీసుకున్నారు - ఫస్ట్ ఓవర్ బౌలింగ్ వినాయక్‌ది.

వికెట్ కీపర్ రాజన్‌కి సంజ్ఞ చేసి అంపైర్ విజిల్ విని బాల్ వేయడానికి ముందుకురికేడు. మొదటి రెండు బాల్స్‌ను డిఫెన్సు ఆడాడు ఆనంద్. మూడవది ఫుల్‌టాస్. అనుకోని ఈ మార్పుకి ఆనంద్ క్షణకాలం ఆశ్చర్యపడ్డట్టు కనిపించినా,

రైట్‌వర్డ్‌గా కొంచెం తిరిగి బాల్‌ని ఫేస్ చేసేడు. వినాయక్ ఫాస్ట్ బౌలర్ కావడంతో స్టాక్ చిన్నదే అయినా బౌండరీ అయింది. కరతాళధ్వనులతో పెవిలియన్‌కి కొత్తకళ వచ్చినట్టయింది. మెడికల్ కాలేజీ టీమ్ నికౌంట్ బౌండరీతో స్టార్టయింది.

"ఏయ్ ! ఆనంద్ ఏ సంవత్సరమే !" అడిగాను, పక్కనే ఉన్న మేరీని—మేరీ మెడికల్ కాలేజీలో హౌస్ సర్జన్. వినాయక్ వరుగు, బాల్ వేయడం చూడ్డంలో మునిగున్న మేరీని డిస్టర్బ్ చేశానా అనిపించింది దాని వంక చూస్తే.

"ఆ ఏమిటన్నావ్ ! ఆనందా ! థర్డ్ ఇయర్‌లో ఉన్నాడు."

ఆమె మాటల్లో ఆమెకు సహజమైన ఉషారులేదు, పొడిగా సంభాషణ పెంచడం ఇష్టంలేనిదానిలా త్రుంచినట్టు చెప్పి ఊరుకుంది.

ఆమె చూపులు వినాయక్‌నే వెంటాడుతున్నాయి.

ఆట చూడ్డంలో మునిగిపోయాను— ఆట ఆ రోజుకు ముగిసేసరికి మెడికల్ కాలేజీ టీము స్కోరు నైంటీఫైవ్ ఫర్ ఫోర్, ఆనంద్ ఆడుతూనే ఉన్నాడు.

"మేరీ ! మళ్లీ మీ హాస్టల్ వరకూ ఏం వెళ్తావు కాని, ఈ రాత్రికి మా రూములో ఉండిపోకూడదూ ? ఇక్కడికి నాలుగడుల దూరం మా హాస్టలు" కలిసి చదువుకున్న ఇంటర్మీడియట్ నాటి రోజులు గుర్తుకు తెచ్చుకుంటూ మేరీతో అన్నాను.

జీవనపట్టు కానికటు

"నాకు రేపు పొద్దునే ఇ. యన్. టి. ఓ. పి..."

"హల్లో మేరీ ! గేమ్ కొస్తూన్నట్లు చెప్పలేదేం ?" అలసటగా ఊపిరి తీస్తూ ఆయాసపడుతూ బౌలింగ్ స్పీడులో వచ్చాడు వినాయక్. మనిషి దృఢంగా ఉన్నాడు. తీర్చి దిద్దినట్టున్న ముఖంలో పసితనం కొట్టొచ్చినట్టు కనుపిస్తోంది. అతన్ని చూసిన వెంటనే విందుకో నాకు జాలి కలిగింది. మధ్యతరగతి కుటుంబంలో పదిమంది మధ్య పెరిగి జీవితంలో సుఖాలు కంటే కష్టాలు, పోయి కన్న బాధ్యతలు, స్వేచ్ఛకన్న బంధనాలే ఎక్కువని నాకు జ్ఞానం వచ్చినప్పటినుంచి మనసులో నాటుకుపోవడం చేత నా మనసు మరీ సులభంగా కరుగుదు. ప్రేమ, అనురాగం, మమత కంటె ఉద్దేకాలు అరుదుగా అదేనా తాత్కాలికంగా మాత్రమే నా మనసులో చోటు చేసుకోగలిగేవి.

అతను దగ్గరవుతున్న కొలది మేరీ ముఖంలో లేత గులాబీరంగు క్రమంగా చోటు చేసుకోవడం గమనించాను. తెలుగు విద్యార్థినివి కావడంతో పరిశీలనమ పదాలల్లోకి మార్చే ప్రయత్నాలకు అలవాటు పడిపోయాను.

"అనుకోకుండా రావడం అయింది, ఈ టీములో నువ్వుంటావన్న సంగతే నాకు తెలీదు !" అంది మేరీ. అది అబద్ధం ఆడుతోందని పసికట్టడానికి ఆడదాన్నే అవనవసరం లేదు.

"మీ టీమ్‌కి హేట్స్ ఆఫ్ మా ఏస్ బౌలర్ ఈ రోజు "మందు" పార్టీ అని ఆటకు రావడం మానేశాడు. సెకండ్ బెస్ట్‌గా వన్ను లాక్కొచ్చారు. ఈ మధ్యనాకు ప్రాక్టీసు లేదు ఆడక. అయినా అడిగితే కాదన లేక సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాను, బౌండరీస్ పిక్చర్స్ చాలానే ఇచ్చాను."

అతని మాటల్లో ఆమెతో మాటాడ్డమే పెద్ద అవకాశం అన్న సంతోషం, సంతృప్తి వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదనే ఆతృత కనిపిస్తూన్నాయి. ముఖంమీద చిరునవ్వు చెదరకుండా అతి ఫాస్ట్‌గా మాటలు బౌల్ చేస్తున్నాడు. కొత్తగా ఆట కొచ్చిన బాట్స్‌మన్‌లా ఉంది మేరీ పరిస్థితి.

"రేపు పొద్దున్న ఇ. ఎన్. టి ఓ పిలో ఉంటా. బాయ్ !" అని నా చేయి పట్టుకుని ముందుకు నడిచింది. దాని ప్రవర్తన నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. వినాయక్ ముఖంలో చిరునవ్వు స్థానే నిరుత్సాహం అలముకుంది. అతన్ని చూస్తే క్రిష్ణశాస్త్రి కవిత్వంలో "వేణు" గుర్తుకు వచ్చాడు.

కొంత దూరం నడచిన తర్వాత, "ఏమే మేరీ ! అన్ని బాల్స్ అతను వేస్తే ఒక బౌండరీ ఐనా చేయకుండా వంపించేశావు?" అన్నాను నవ్వుతూ. మా క్రికెట్ ఫేన్సు పరిభాష అది. బౌండరీ అంటే చిన్న ఉపన్యాసం, పిక్చర్ అంటే ఎదుట వాడిక బోరు కొట్టేవరకూ ఆగని ఉపన్యాసం. బాల్‌ను వేసేది బోయ్ ఫ్రెండ్, బాట్ చేసేది అమ్మాయి. బాటింగ్ స్ట్రెంత్‌నుబట్టి మాట్లాడేది ఉత్తపట్టులా, ప్రేమపట్టులా అన్నది నిర్ణయింపబడుతుంది. ఓహో, ఎన్ని వన్‌వే ట్రాఫిక్‌లనుపట్టే సేమో మా పద్ధతితో, రోల్స్ రివర్స్ అయితే అది వన్‌వే ట్రాఫిక్ లవ్. ఆ బోయ్ టైమ్‌ను వేస్టు చేస్తున్నట్టే, ఇన్నింగ్స్ డిఫీట్ ఖాయం. అది అడిగినదానికి జవాబు చెప్పలేదని గుర్తించాను. దానికిష్టం లేనప్పుడు మాట్లాడించడం అసాధ్యమని గుర్తుకు తెచ్చుకున్నాను.

ఆయనోఫ్థియర్‌లాబ్స్ దాటి హాస్టలుకు వెళ్లే రోడ్డుమీద నడుస్తున్నాం. చిరుచీకటి కమ్ముకుంటోంది. స్టాఫ్ క్వార్టర్సులో పాలు పితకడానికి గేదెల్ని తోలుకు వెడుతున్నారు. కిర్లంపూడి లేఅవుట్‌లో హౌ పెన్ కేసి చూస్తూ నడుస్తోంది మేరీ. కట్టడం పూర్తయిన యిళ్లు చూడ్డానికి ఇప్పుడే



సంతానము గర్భాశయ వ్యాధులు సుఖ ప్రసవము సెక్స్ అంతరంగిక సమస్యలు మొలలు,చర్మవ్యాధులకు అనుభవ చికిత్స పోస్ట్ ద్వారా చికిత్సకలదు

సరోజ నర్సింగ్ హోమ్

డా.ఎస్.సరోజిదేవి-డా.వి.మధు
(సెక్స్ స్పెషలిస్ట్స్)
(శ్రీనివాసమహాల్,గణపతిరావురోడ్, విజయవాడ)
(జంజ్ ఇన్స్టిట్యూట్,శ్రీలంకా స్ట్రీట్,గుంటూరు)

లతకు వందిరే అందం..... మహిళకు

శ్రీ

TRADE MARK REGD NO 168735

22 ct. బంగారు కవరింగ్ చేయబడినవి

ఆభరణములే అందం

PHONES: 235, RESI: 785.

nirmala

తయారుచేయువారు:
శ్రీ గోల్డ్ కవరింగ్ వర్క్స్ Regd
P.B.No 35. శ్రీ సుహాల్, మచిలీపట్నం. A.P

నిమా ఫాన్స్



ఇతర శ్రేణులు :
1. కాబిన్, పెడస్టల్, ఎగ్జాస్ట్, వాల్ మౌంటింగ్.
సంప్రదించండి :
జ్యోతిమార్కెటింగ్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్,
5-4-187/7, 1వ అంతస్తు, కర్నూలవ్వెదాన్,
ఎం.జి. రోడ్, సికింద్రాబాద్-500003,
ఫోన్ : 74605.

జీవనపట్టికానికటు

బావున్నాయి. కన్‌స్ట్రక్షన్ ఇంకా పూర్తవనివి ప్రామిసింగ్‌గా కనుపిస్తున్నాయి.

"ఈ ఏరియాలో ఇళ్లు సుపర్బ్, వాట్ డు యు సే?"

టాపిక్ మార్చడానికి ప్రయత్నిస్తోందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. "ఛల్ ఉడ్ జారే వంఛీ..." మహమ్మద్ రఫీ పాట బోయ్స్ హాస్టల్ నుంచి వినిపిస్తోంది.

"ఈ సంజీవయ్య కాలనీ అంతా అప్పర్ ఇన్‌కమ్ గ్రూప్‌కి టవున్ ప్లానింగ్ ట్రిమ్మ్ ఎలాట్ చేసిన సైట్లమీద కట్టిన ఇళ్లే. రాజా పోతులా వున్నాడని ఇవి సుపర్బ్‌గా ఉండక మరెలా వుంటాయే! సామ్యవాదం గురించినదంతా ఉపన్యాసాలకు, సినిమాపాటలు రాసేవాళ్ళు పేదల మర్యాదలుగాంచే కవిత లల్లడానికి! పేదలు లేందే..."

"అబ్బ! స్టాప్ యువర్ సిక్సర్! నీలాంటి వాళ్లని వేఫల్ విత్ గ్రీన్ ఐజ్ అంటారు. నీకు లేదని జెలసీ, కూలివాడు లేకుండా శ్రామికవర్గం లేకుండా ఇళ్లూ లేవవూ, పరిశ్రమలు పని చేయవు. సొసైటీ అఫర్ ఎవ్విరిబడీ అపర్చ్యునిటీస్ టు బికమ్ వాటెవర్ హిజ్ విల్ లైక్స్, ఈక్వల్ అపర్చ్యునిటీ ఈజ్ ది ఎసెన్స్ ఆఫ్ డెమొక్రసీ విండ్ సోషలిజమ్ అండర్ డెమొక్రసి..."

"ఆపవే నీ బొండరీ! వీధిబడి నుండి హైస్కూలుకు వెళ్లడానికి నిరుపేదలలో ఎంతమంది కవకాశం ఉండే, వాళ్లలో కాలేజీ చదువు అదృష్టానికి నోచుకున్న వాళ్లెందరో, ఇంక యూనివర్సిటీ చదువు వేరే ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. ఏవిటే! ఆ ఈక్వల్ అపర్చునిటీస్? జీవన పరుగు పందెంలో ఐయల్దేరే ప్రదేశాల మధ్య యోజనాల దూరాలు..."

"కేకవెయ్యకు! ఆటుచూడు..."

త్రాగిన వాళ్లు ఇద్దరు దెబ్బలాడుకుంటున్నారు. వాళ్ల మామూలు మాటలు జుగుప్స కలిగించేవి. చూసి మేరీ కేసి తిరిగాను.

"తెల్లారి లేచింది మొదలు ప్రజల్లో అన్ని తరగతుల ప్రజలను చూస్తూ ఉంటామే. ఆ త్రాగుడు వాడు మానేస్తే, మానేయదలిస్తే హైయర్ ఎడ్యుకేషన్ వాళ్ల పిల్లలకు చెప్పించలేనేం కాదు ఈ రోజుల్లో. ఉన్న అంతరాలను కాదనను, అవి తగ్గించడానికి ప్రభుత్వం తాపత్రయపడడమే కాని పేద ప్రజలు వాళ్ల అభివృద్ధి గురించి వాళ్లు ఆలోచిస్తున్నారా? వాళ్ల జీవన విధానాలను మార్చుకుని కుటుంబంలో పిల్లల చదువుకని ఆసక్తి చూపిస్తున్నారా? వీలైన పేదలు కూడా పిల్లలను కనడంలో చూపే ఆతృత ఆ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదు. ఈ పేద కుటుంబాలలో స్త్రీలే నయం, కొంతలో కొంత పిల్లల చదువుమీద ఆరోగ్యం గురించి శ్రద్ధ చూపిస్తున్నారు — తన్నుతాను బాగుచేసుకునేందుకు ప్రయత్నించని మనిషికి ఆ దైవం కూడాతోడ్పడలేదు...

ఏవిటే మీ హాస్టల్ బిల్డింగ్ ముందు లైట్ లేదు?"

"లైట్ పోయిన తర్వాత కొన్నిరోజులేనా పోనిదే పోయిన బల్బును మార్చడం జరగదులే..."

"అబ్బ! తెలుగు స్టూడెంట్ అనిపిస్తావే మాడ్లాడే ప్రతివాక్యంలో..."

"ఏం ఓయ్! "షోలే" సినిమాకెళా మని మూడు రోజుల నుంచి ప్రామిస్ చేస్తూ విగ కొడ్తున్నావు" ఫిలాసఫీ స్టూడెంటు రాధతో హిందీ ఎం ఏ. చేస్తున్న విమల అంటూ వచ్చింది మెట్లదగ్గరకూర్చున్న ఆమెదగ్గరకు. మా చిన్న హాస్టల్లో సినిమాల మీద అభిరుచీస్ వాళ్లు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ అన్ని సినిమాలను భాషాభేదం లేకుండా చూస్తారు, సినిమాలోని ప్రతీ అంశాన్ని తరచి తరచి చూసి తిరిగొచ్చి రోజుల తరబడి చర్చిస్తారు. వాళ్లు సాయంత్రం రోజుల్లో జరిపే ఆ చర్చలు, మాకు కావాలనుకున్నపుడు మంచి కాలక్షేపం. రాధకు అమితాబ్ కృష్ణ ఫేవరెట్స్, విమలకు శోభన్, ధర్మేంద

పెరుగుతూ...!

పెరిగే చంద్ర కళలలాగ
విజ్ఞానం రోజూ
పెరుగుతూవుంటే —
పెరిగే చంద్రుని నీడలాగ
నేను అజ్ఞానిని...
నాకు తెలియనిది చాలావుంది...
అనే భావం కూడా రోజూ
పెరుగుతూ వుంటుంది!

— వి.వి. ఆర్. సత్యనారాయణమూర్తి

ఫేవరెట్స్. మా రూమ్‌కి వెళ్లిన తర్వాత మేరీ మా రూమ్‌మేటు లిటరేచర్‌స్టూడెంటు పరళతో సాహితీ చర్చ సాగించింది. నాకు ఆ సాహిత్యంతో పరిచయం తక్కువ. విశ్వనాథ "వేయిపడగల" పారాయణ చేయడంలో నేను లీనమైపోయాను. మెస్ టైమైన తర్వాత మెస్‌కు వెళ్లి భోంచేశాం.

హాస్టల్లో చేరిన దగ్గర నుంచి రుచిలేని టప్పిడి భోజనానికి అలవాటు పడ్డాను. కాంటీన్‌లో చేసే ఫలహారాలు, ఆయా తెచ్చే మిరపకాయ బజ్జీలే ఆధారాలు మా జిహ్వలు ఆర్తులై ఉండడానికి మేరీ భోజనందగ్గర మౌనం వహించింది

"పదవే! అలా బీచి వరకూ వెళ్దాం!" అంది మేరీ మూడ్ కనిపెట్టిన రాధ బీచ్‌లో ఫిలాసఫీ స్టూడెంటు సంభాషణా చమత్కారం మేరీని కదిలించలేదు. దూరంగా డాల్ఫిన్స్ వోన్ దగ్గర దీపాలను చూస్తూ కూర్చుంది. సముద్రం ఎప్పుడూ తానే చైతన్య వంతంగా తన ఆర్కెస్ట్రాను ప్లేచేస్తూనే ఉంది. ఒకక్షణం లల్లబీ ట్యూన్ మరోక్షణం ప్రబోధగీత ఉరవడి ట్యూన్ అలారకరకాలైన ట్యూన్స్ సముద్రం వినిపిస్తూనే ఉంటుంది. వాటిని ఇంటర్‌ప్రెట్ చేసే చెవులంటూ బీచ్ గోయర్స్‌కు ఉంటే... మేరీ గురించిన ఆలోచనల్లో నేను పడడంతో రాధ మాట్లాడ్డం వన్‌వే ట్రాఫిక్‌గా సాగుతూంది. అంతవరకు పెదవి మెదపని మేరీ హఠాత్తుగా అంది, "విజయా! అటుచూడు! దూరంగా! చిమ్మచీకటిలో నేల వింగి కలసినట్టు కనబడే చోటు! అవి కలియవని కలిసేవి కావని మనకు తెలుసు, కాని కలసినట్టు కనిపించడాన్ని మరీ మరీ చూసి మురిసిపోతాం. జీవితంలో కూడా..."

మేరీ మూడ్ బాడ్ నుంచి వర్స్‌కు మారింది. దాని కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నట్టు అనిపించి రూమ్‌కు తిరిగిపోవడమే వయమనుకొన్నాను. ఇంకా ఆలస్యం చేస్తే మునిసిపాలిటీవాళ్లు వీధి దీపాలను ఆర్పేస్తారన్న భయం కూడా లోపల నుండి రూమ్‌కి రమ్మనమనే చెప్తోంది. తిరిగి వస్తున్నప్పుడు మేము చూసిన దృశ్యాలు ఆధునికత కాదు, సంప్రదాయాన్ని వాటిలో మంచిని పరిహసించడం, ఈ దేశానికి కావల్సింది మనుమల్ని ప్రగతిపథంలో నడిపించే పరమాత్మ ఉనికిని ఊరికే శంకించడమే పనిగా పెట్టుకొని హేతువాదం, మంచిని మరచిపోయేట్టు చేయని కార్యదీక్ష ఆత్మవిశ్వాసం, అవసరమైనప్పుడు ఆశయాలకోసం అన్నిటినీ వదలుకోగల చిత్తశుద్ధి, త్యాగశీలత అలవాటుకు బానిసలయి, జీతపు తొలి సంధ్యలోనే వెలుగుని పెంచుకుంటూ పోయే బదులు శక్తిని పుంజుకుంటూ ముందుకుపోయేబదులు నిర్లక్ష్యంగా పైలాపచ్చీసుగా చెడు అలవాటుకు బానిసలయి తిరిగే యువత చీకటిని పోగు జేసుకుంటూ పోయే యువత దేశ ఉజ్వల భవిష్యత్తుకు పునాది కాలేదు, భవిష్యత్తుకు గొడ్డలి పెట్టే అవుతుంది. యువతనలా చేసే హక్కు, ఏమీ చేతకానట్టు, మూసిమూడనట్టు వదిలివేసే నిర్లిప్తత పెద్దలైన వారికి తగదు.

పొద్దున్న ఆరు గంటలకే నన్ను నిద్రలేపి డ్యూటీ అంటూ వెళ్లిపోయింది మేరీ. దాని మౌనం, డిప్రెస్డ్ మూడ్ గురించే ఆలోచిస్తూ, ఆనంద్ రూపం మనసులో మెదలుతూ ఉంటే స్నానం ముగించిందనిపించి తయారయి కాలేజీకి వెళ్లిపోయాను. క్లాసులో ఉండగా ప్యూనొచ్చి ఎవరో ఫోను చేస్తున్నారంటే ఆఫీస్ రూమ్‌కి వెళ్లాను. మేరీగొంతు అట్టుంచి. మేరీ మెల్లగా మాట్లాడుతూంది. వినిపించక గట్టిగా చెప్పమని దమాయించాను, మా ఆఫీసులో లేడీ టైపిస్టు నా గొంతుక ధాటికి బెదిరిపోయినట్టుంది, కళ్లప్పజించి నా వైపే చూస్తోంది. మరి మేరీ గొంతులా నా గొంతు సన్నమూ మన్నితమూ కాదు దాని మాటల సారాంశం సన్నోసారి హాస్పిటలు కొచ్చి దాన్ని వార్డులో కలియమని. గ్రామర్ క్లాసుకు ఫెంచి లీవ్ పెట్టేసి బస్సెక్కి హాస్పిటల్ కెళ్లాను.

"ఏమే మేరీ! అంత దిగులుగా కూర్చున్నావు" అన్నాను, సంజ్ఞలే తప్ప మాటనోట పెకలని మేరీతో చెయ్యి విరిగిన కర్ర కుర్చీలాక్కుని కూర్చున్నాను. అక్కడ వాతావరణం పరిసరాలు అది ఆస్పత్రిలో భాగమని ఏనాడూ హాస్పిటలుకు వెళ్లే దురదృష్టం కలగని వాళ్లకు కూడా తెలుస్తుంది. రోగాలను కుదర్చడంలో ఇచ్చే మందులు, చూపించే శ్రద్ధ ఎంత ముఖ్యాలో పరిసరాలు వాతావరణంకూడా అంతగానూ ముఖ్యమే అని డాక్టర్లు చేసే ఘోష అరణ్య రోదనే! స్టీఫ్ రూమ్సే ఇలా ఉంటే ఇంక వార్డుల్ని ఎలా ఉంటాయో ఊహించి తెలుసుకోవచ్చు, చూడాల్సిన అవసరం లేదు. మరి పేదరికం అన్ని నరకాలను దాచడానికి పనికొస్తుంది పేదదేశాల్లో.

"ఏమీలేదే! నిన్న నా దిగులుకు, కొన్నాళ్లు మండి నన్ను వదలకుండా బాధిస్తున్న దిగులుకు కారణం నీకైనా చెప్పి కొంత రిలీఫ్ పొందుదామని పిలిచాను."

దాని కళ్లలో తడి, ముఖంలో చేతనం, నాకు ఈ మధ్యకాలంలో కన్నులు తడయినట్టు గుర్తులేదు. నాకు అంత సుఖంగా



పెండ్లి ముందు, తర్వాత

వక్రగతులు గుప్తరోగములకు శాస్త్రీయమైన జీవితాంతం ఆరోగ్యమునకు యౌవనమునకు ఉత్తమ చికిత్సచేయుదురు.

"భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్ట్"

Dr. RAI
(B.D.V.T.REGD.)

ప. 8.00 నుండి 1 గం. వరకు సా. 4 నుండి రాత్రి 9.30 వరకు

ఆదివారం సెలవు లేదు.

రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)

అలంకార్ థియేటర్ పక్కన, గాంధీనగర్
విజయవాడ 3. Ph: 74.638

తెలుగులో టైలర్ పుస్తకాలు

ఈ నాటి ఫ్యాషన్లతో బ్లౌస్ పాంట్స్, స్కాలు 80 జాకెట్స్, 110 పర్టువగైరా 175 కటింగులు 3 వేల నమూనాలతో 365 ప్లాన్లు 400 పేజీలు రు. 40 -

ప్రజలు ఎక్కువ ప్రశంస పొందిన 35 రకాలు స్వయంగా కత్తిరించి కుట్టేది 424 పే. 500 బొమ్మలు. రు. 25 అడ్వాన్సుగా రు. 5 పంపాలి.

జి. పున్నారావు చౌదరి,
దొప్పర్రు, తెనాలితాలూకా 522312

జీవనపట్టు కానికటు

ఏడుపురాదు. ఆడదానికి చటుక్కున కన్నీరొస్తుందన్న మగాళ్ళ సాధారణీకరణ నా విషయంలో వర్తించదు విషాదానికి విరుగుడు హాస్యం.

"ఏవిటీ నీ మొహం! అనుకోకుండా విల్ బి డబ్బు, అయి అవుటయిపోయిన క్రికెట్ ప్లేయర్ మొహంలా! పేషంట్లకు ధైర్యం చెప్పాల్సిన వైద్య వృత్తి చేబట్టబోతూ ఆస్పత్రిలోనే దిగులుతో మొహం వ్రేలాడేసే నువ్వు, మంచి డాక్టర్‌వి ఎలా అవగలవ్!" అన్నాను నవ్వుతూ, దానిమూడ్‌లో భారమైన వాతావరణాన్ని భరించలేక

"ప్లేలో ఓడడం బాధ కలిగించేది కాదే విజయా! పే మొదలవకుండానే డిస్ క్వాలిఫై అయే ప్లేయర్‌ను చూస్తేనే అపరిమితమైన బాధ కలిగేది మెడికల్ కాలేజీలో నేను గడిపిన కొన్ని సంవత్సరాలు నాకు నేర్పిన పాఠం ఒకటుందే! డాక్టర్లను మించిన నటులుండరు. నటులు డబ్బుకోసం, పేరుకోసం లేదా కేవలం ఉత్సాహంకోసం నటిస్తారు. రోగులకు ఆత్మస్థైర్యం, నమ్మకం కలిగించడానికి లేదా భయపెంచడానికి ఇలా అవసరాన్ని బట్టి నటిస్తూ ఉంటారుడాక్టర్లు. ఆ నటన నిత్యం ఉండేది, ఇట్ ఈజ్ ఏన్ ఇంటెగ్రల్ పార్ట్, ఆఫ్ ది మెడికల్ ప్రొఫెషన్. ఆ నటించగలిగే శక్తి అయినవాళ్ళు ఆప్తులు, పేషంట్లు అయినప్పుడు సన్నగిలిపోతుందే. డాక్టరు మగ ఐనా ఆడైనా నటించే అసమర్థతను కోల్పోవడం జరుగుతుంది

వినాయక్ నన్ను మొదటి సారిగా రైల్వే ఫ్లాట్‌ఫాం మీద చూశాడు. చూసినప్పటి నుంచి నాలో ఏంచూశాడో! స్నేహం చేసేడు. అది వన్‌వే ట్రాఫిక్ మన పరిభాషలో. అతను చొరవగా స్నేహం చేయబోతే అభ్యంతరపెట్టలేకపోయాను ఎంతో అభిమానంతో ఆప్యాయంగా మాట్లాడేవాడు. వారానికొకసారైన కలిసి మాట్లాడందే ఉండలేక పోయేవాడు. అలా కలుస్తూనే ఉన్నాం, సినిమా కనిపిస్తే కలిసి తిరుగుతూనే ఉన్నాం. మొదటి రోజే కాదని చెప్పకుండా ఇన్‌స్టింటివ్‌గా స్నేహాన్ని నటించడం నేను చేసిన తప్పు. నాకు వివాహం అయ్యుండుంటే ప్రస్తుతం నేను పడుతున్న బాధను తప్పించుకునేవాన్ని. కాని మా మేనత్త కొడుకు ఎబ్రాడ్ వెళ్ళి నన్ను ప్రేమ తానికి వంటరిగా మిగిలేశాడు. బహుశా నెక్స్ట్ ఇయర్ నాకు, బావకు పెళ్ళవుతుంది.

(ముగింపు పేజీ)

చలికాలంలో వెచ్చదనం అనుభవించండి

కేసరి జీవన్

సేవించండి

శుద్ధమైన కేసరి కల్గిన స్వాదిష్టమైన టానిక్
సంవత్సరం పొడుగునా ఆరోగ్యవంతంగా ఉంచుతుంది

* శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది.
* దగ్గు, జలుబును అరికట్టుతుంది
* శారీరక, మానసిక అలసట, అశాంతిని తొలగిస్తుంది.
* రోజంతా శక్తివంతంగా వుండటానికి తోడ్పడుతుంది.

రుండు

BROTHERS/ZKJ/12881 TEL

జీవన పట్టుకోని కథలు

డా॥ కడుపల్లి లక్ష్మణ రావు

(గత సంచిక తరువాయి)

వినాయక్‌తో స్నేహానికి సజావైన ముగింపు విలానా అన్న సమస్య ఒకవంక బాధిస్తూ ఉంటే అంతకంటే తీవ్రమైన సమస్య మరొక పెదురయింది గత రెండు మూడు నెలలుగా తనని పెళ్ళిచేసుకోమని పదేపదే చెప్తున్నాడు. వత్తిడి చేస్తున్నాడు ఇన్నాళ్ళ స్నేహం నటనే అని ఒక్క మాటలో చెప్పేయవచ్చు, కాని ఆ షాక్ వినాయక్ తట్టుకోలేడని మనిషిగానే కాదు వైద్య విద్యార్థిగా నాకు తెలుసు హిజ్ ఈజ్ చైల్డ్ లైక్ సైకాలజీ, ఈ కాలంలో యు ఫైండ్ సచ్ పీపుల్ వెరీ రేర్లీ ఏదోలా దుఃఖ పెడుతూ, అవునూ కాదు అనకుండా కాలం గడుపుతున్నాను అతనితో స్నేహాన్ని వదులుకోకుండానే ఉంటున్నాను. నాలుగు రోజులక్రిందట మా ఛీఫ్ వినాయక్‌ను పరీక్షగా చూసి అతనిని గూర్చిన వివరాలు అడిగేరు చాలా కేజువల్‌గా జరిగింది నన్ను కలిసి సినిమాకు తీసుకు వెళ్ళడానికి వినాయక్ వచ్చాడు వార్డ్‌లో కొంచం పనుంది రూములో వినాయక్‌ని కూర్చోమని చెప్పి పని చూసుకు వొచ్చాను వెళ్ళబోతూ ఉంటే, ఛీఫ్ విదురయితే వినాయక్‌ని పరిచయం చేసేను. వినాయక్‌లో ఏదో ఆకర్షణుంది, ఒకసారి చూస్తే చాలు పీపుల్ బిగిన్ టు లేక్ ఇంటర్స్ట్ ఇన్‌హిమ్ ఆ సాయంత్రానికి సినిమా ప్రోగ్రాం గురించి మరిచిపోయి ముగ్గురం హాస్కలో పడ్డాం.

వినాయక్‌కి తెలియకుండా మర్నాడు వినోదంకోసం అన్నట్లు ఎక్స్‌రే మొదలైన పరీక్షలు జరిపించేం ఆ సంగతి అతనికి గుర్తున్నట్లేలేదు ఇట్స్ గేమ్ స్కోప్ ఫర్ సస్పెక్టింగ్ లంగ్ కేన్సర్ ఈ వేళ సాయంత్రం సినిమా ప్రోగ్రాం పెట్టేడు సాయంత్రం అయిదుకి కలుస్తాడు ఈ సంగతి అతనికి చెప్పడం విలా, ఫర్దర్‌గా మెడికల్ ఇన్వెస్టిగేషన్స్ చెయ్యాలి చూడవే! విలా

మొదలయినది విలా పరిణమించి ఇంత బాధకు కారణమౌతోందో! అంత ఆరోగ్యంగా కనుపించే మనిషికి హారిబుల్ డిసీజ్ ఉండే అవకాశాలు ..

"చూడు మేరీ! మనిషికి సానుభూతి పాటి మనుషులంటే స్నేహభావం ఇవన్నీ అవసరమే అలాగని ఇతరుల సమస్యలగురించి మనం అతిగా ఎరీ అయిపోవడం ఆరోగ్యకరమైన లక్షణంకాదు వినాయక్ నన్నావు, కాని నీ మనస్తత్వం కూడా అలాటిదే విందరికో ఎన్నో కష్టాలొస్తూ ఉంటాయి, కొన్ని తొలగేవి కొన్ని తొలగనివి అని తెలిసి మనం క్రుంగిపోవడం అలవాటు చేసుకుంటే జీవితంలో చేదుమాత్రమే అందుకునేవాళ్ళం అవుతాం బెటర్ టెల్ విబౌట్ హిమ్ హౌ ఇట్ హెల్ప్ కండిషన్! నేవెళ్ళాలాస్ట్ అవర్ కేనా క్లాసుకు వెళ్ళడం అవుతుంది బాయ్!"

2

"ఓయ్ జయా! ఫోటో ఆల్బమ్‌లోకి చూస్తూ గతంలో విహరిస్తున్నట్టున్నావ్! ప్రస్తుతానికి రావోయ్!"

నిజమే, గతంలోనే విహరిస్తున్నాను అనుకున్నాను ఆయన పిలుపు, మాటలు విన్న తరువాత వినాయక్ ఏమయ్యాడో, మేరీ ఏమయిందో? మేరీ లాంటి మంచి స్నేహితురాలు గురించి తెలియకుండా పోవడం స్నేహం అంటే ప్రాణం పెట్టే నాబోటి గాళ్ళకు కష్టమే!

"గతం ప్రస్తుతం కంటే తీయగా హాయిగా వుంటుందని మాకూ తెలుసు కాని, మధ్య మధ్య గతంలోకి జారుకోవడం వింత సహజమో ప్రస్తుతాన్ని విస్మరించకుండా ఉండడం కూడా అంత అవసరం. రవీంద్ర భారతిలో బెస్ట్ మ్యూజికల్ ప్రోగ్రామ్ ఉందోయ్ "

"చూడండి! నీకంత ఇంటరెస్ట్ ఉంటే మీరు వెళ్ళండి, నాకు మూడ్ లేదు నేను రాను!"

"ఏం జయా డియర్! మీ ఒకనాటి ఆనంద్ గుర్తుకొచ్చాడా?"

దగ్గరకొచ్చి చెక్కిలి తాకి అదోలా మాట్లాడితే కోపం నటించడం కష్టమైన అని ఆనంద్ పేరుతో విగతాళి చేసేసరికి నవ్వొచ్చింది నవ్వేశాను ఆయన కరాల్లోకి వొదిగిపోతూ!

"లేదండి! శశిరేఖ ఫోటో ఒక్కటేనా ఆల్బమ్ కోసం కష్టపడి సంపాదించలేక పోయేనే అని నన్ను నేను నిందించుకుంటున్నారు!"

ఈసారి నవ్వడం ఆయన వంతు శబ్దం లేకుండా ముఖమంతా వెలుగులు నిండేలా నవ్వడం ఆయన ప్రత్యేకత

"మీ ఆనందే నయం, ఇంకా వింతోమంది ఉన్నా తనున్న ఫోటో ఒకటి నేకు మిగిల్చాడు శశిరేఖా! మై గాడ్ రామాయణ కాలంలో పుట్టాల్సినది ఈ శతాబ్దంలో పుట్టింది నువ్వు, ఆనంద్ కలిసి ఎన్నిసార్లు షికారుకు, సినిమాలకు వెళ్ళారో నాకు తెలీదు కాని జయా! శశిరేఖ, ఎంత పాతకాలం మనిషంటే కాలంలో వున్నప్పుడు చేయాల్సిన పనులను చేయడానికి కూడా బెరుకూ, జంకే! ఫోటో కూడా ఇవ్వను పొమ్మంది, పార్టింగ్ గిఫ్ట్‌గా అడిగితే!"

"సారీ ప్రభాకర్‌గారు! స్నేహంగా తిరుగుతున్న కాలంలో ఆనందేది అడిగినా నేను కాదనలేదు, నాకు ఇష్టాలున్నది అడగలేదన్న విచారమే నాకు మిగిల్చిందుకు అప్పట్నుంచి ఇప్పటవరకూ ఆనందంగా వింత ఇష్టమో లంత కోపం కూడా!"

మళ్ళీ వెలిగింది ఆయన ముఖం నవ్వుతో!

"మీ ఆడవాళ్ళతో వచ్చే చిక్కే యిది విజయా! కొన్నిటిని మగాళ్ళు ఆడాళ్ళ నుంచి అడగరు ముష్కరులైతే బలవంతంగా తీసుకుంటారు, సాత్త్వికులైతే అడక్కుండా ఇస్తేనే పుచ్చుకుంటారు మొదటి తరగతి జనాన్ని మీ ఆడవాళ్ళు దుర్మార్గులని నిందిస్తారు, రెండవ తరగతి జనాన్ని ఉత్త మెతకవాళ్ళని గేలిచేసి చిన్నచూపు చూస్తారు అవునా?"

కాదు! ఆడది ముష్కరులంటే నే లెంగికంగా ఇష్టపడుతుందని సాలూరైట్ చేసింది చీఫ్ పోర్నో రచయితలు మనసు సున్నితంగాను, మాట సున్నితంగాను చేతలుసున్నితంగాను ఉన్న మగవాడంటేనే ఆడది ఇష్టపడుతుంది మన పురాణాలు రాసిన రచయితలు స్త్రీని అర్థం చేసుకున్నట్లు ఈ మధ్య కాలపు రచయితలు స్త్రీని అర్థం చేసుకోలేదు వాళ్ళు స్త్రీ గురించి చెప్పేవి రచనల ద్వారా ప్రచారం చేసేవి అబద్ధాలు లేదా హాఫ్-ట్రూత్స్ స్త్రీ స్వభావాన్ని వక్రంగా చిత్రించి చిత్రించి స్త్రీ మనస్తత్వాన్నే మార్చేశారు, ఈ కాలపు రచయితలు

"నువ్వు ఇదీ!" అని పదేపదే అంటే అదే అయి కూర్చుంటుందన్నది ఎలిమెంటరీ సైకాలజీ పాఠం "

"జయగారూ! మీరు చాలా చదువుకున్నవారు, ఆలోచించే శక్తి గలవారు, ఉపన్యాసం యివ్వగల సమర్థత ఉన్నవాళ్ళు అన్నీ ఒప్పుకుంటాను బయటకు వెళ్ళడానికి తయారవుతారా? రవీంద్ర భారతిలో బస్ "

"అగండి ప్రభాకర్‌గారూ! రవీంద్రభారతి మెట్టెక్కి లోపలకు ప్రవేశించి కుషన్ చైర్‌లో కూర్చుని ఆర్కెస్ట్రాను గురించిన ఇంట్రడక్షన్ వినడం, అదో ఆనందకరమైన అనుభవం అయిదునిముషాలు,రడీ అవుతాను ఇంక రడీ అవడం కుదిరేదెట్లా, వదలండి తొందర చేసేదీమిరే, అదు తగిలేదీ మీరె"

"ఆల్‌రైట్, గ్రీన్ సిగ్నల్, పాసేజ్ క్లియర్ వెళ్ళి తయారయి రండి జయాదేవిగారు!"

3

"ఏం జయా! ఊరికి కొత్తవాడ్ని ఏవిటి విండోలోంచి అదేపనిగా చూస్తున్నావ్, కార్లో కూర్చున్న దగ్గర మంచి ఉలుకూ పలుకూలేదు అంత మెల్లగా కారును పోనిస్తున్నది నువ్వేదైనా మాటాడితే వినసంభాషణ సరదా తీర్చుకుందామని"

"ఆఁ అబ్బే ఏం లేదూ! ఇంకా గతంలోనే ఉన్నాను, ఒక స్నేహితురాలు గురించిన జ్ఞాపకాలు "

"ఆయా! స్నేహితురాళ్ళు స్నేహితురాలి కాలంమీద డిమాండ్ చేసినా ఫరవాలేదు, ఆ స్నేహితురాలి భర్త ప్రెషన్ లీజర్ టైమును మింగేయడం క్షమార్హంకాదు"

"రోజూ కలిసి కాపురం చేస్తున్నవాళ్ళమే కదండీ! పాత స్నేహితులు అప్పుడప్పుడు



మాత్రమే గురు కొస్తారు వాళ్ళను జ్ఞప్తికి తెచ్చుకోవడం క్షమార్హం కాదంటే, క్షమార్హమైనదంటూ జీవితంలో ఏదీ మిగులదు!"

"గతంలో అనుభవించిన సుఖాలను తలచుకుని మురియడమో, భవిష్యత్తును గూర్చి కలలు కంటూ సంబరపడిపోవడమో తప్ప చాలామంది మనుష్యులకు ప్రస్తుతంలో ఆనందంగా కాలాన్ని గడపడం అంత సులభంగా అబ్బని వేర్పరితనం."

"ఏవండి ప్రభాకర్‌గారూ! శశిరేఖ గురించి మీ నెమరువేయడాలు, కలలుకనడాలు ప్రస్తుతంలో ఆనందంగా కాలాన్ని గడపగలిగే వేర్పరితనానికి ఋజువులేనా?"

"జయా! నీతో వచ్చే ఇబ్బందే ఇది ఏదో తోచింది పదేపదే అంటే ఆ అన్న విషయాన్నే మరకే వర్తిస్తే ఎలా? నేనన్నదాంతో ఏకీభవిస్తావా, అదివాస్తవం కాదంటావా?"

"ఓహో! సంభాషణలోకి దించడానికి ఇదో విత్తుగడా? మీ వెనకాలఉన్న వాళ్ళ నోరు మెదపకుండా వుండడం మంచిదని సిటీస్‌లో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో తోడ్పడే విన్నో తీసుకోవలసిన జాగ్రత్తలలో అదొకటని గుర్తు చేయాలా?"

"అబ్బే అవసరం లేదు రోడ్డు జాగ్రత్త గురించి ప్రస్తుతానికి ఉపన్యాసం ఇవ్వ ప్రయత్నం మాను! విత్తుగడన్నావు కాకపోయిగా సాయంత్రం షికారుకు బయలుదేరితే మూతి ముడుచుకుని కూర్చునే ది భార్య అయితే ఆ మగాడు ఏవయిపోవాలి?"

"ఏవీ అవడు ఆయన ఆలోచనల్లో ఆయనుంటాడు! కలిసి ఉన్న ప్రతీ క్షణం భార్యా భర్తలు వసపోసినపిట్టల్లా నాగుతూనే ఉండాలా? ఉండాలని నేనెక్కడా వినలేదు!"

"ఇప్పుడు విను, ఇద్దరు కంపెనీఅన్నారు, ఎందుకని? ఒకడైతే మాట్లాడగలిగేది మనస్సుతోనే, ఆలోచనలో పడిపోతాడు ఇద్దరైతే ఆలోచనల్నవలకు వెట్టి సంభాషణ సాగిస్తారు ఒకరికొకరు కంపెనీగా కాలక్షేపం జరవడానికి వదలుకోకూడని మంచి అవకాశం"

"మీ వాగుడు సరదాను తీర్చడం ఎవరికేనా సాధ్యం కాదు, నావలన కానిపని అది!"

"అంటే డియర్! యూ కన్సిడర్ మి ఏజ్ విటా కెటివ్ ఫెల్లో?"

"నేను తెలుగులో అన్నాను మీరు ఇంగ్లీషులో అన్నారు, నా భావం అదేకదండీ!

జీవనపట్టుకానికటు

ఒకసారి అనడమే జంకుతూ అన్నాను, ఆ పీల్‌మీద కంట్రోల్‌పోయి పేవ్‌మెంట్‌మీదకి తోలేస్తారుకదాని రెండోసారి అని"

"యూ సిల్లీ! విన్నాళ్ళనుకున్నావ్ ఈ చక్రం తిప్పడంలో నా అనుభవం? నన్ను ఉత్త వాగుడుకాయను అన్నది నువ్వు కాబట్టి పట్టించుకోను నువ్వెనా సరే నా డ్రైవింగ్ స్కిల్‌ని అవమానించ ప్రయత్నిస్తే తక్కువ చేసి మాట్లాడితే పట్టించుకొందున"

"పట్టించుకొని ఏం చేసారు?"

"ఇంటికెళ్ళిన తర్వాత చెప్తాను"

మొహాన్నంతా వెలిగిస్తూ సిండుగా నవ్వు, నిజంగా విడుట మనిషి దూషించినా నవ్వే సమర్థుడున్న మనిషి ఇలాంటి మనుషులకు సరదాకైనా కోపం తెప్పించడం ఇంపాసిబుల్.

సార్థకత

పుస్తకాలు రాయడం గొప్పకాదు
రాసింది పదిమందికి చెప్పాలి.
రాసింది చెప్పడం గొప్పకాదు,
చెప్పింది చేసి చూపాలి.
అప్పుడే
రాసిన దానికి
రాసినవాడికి
సార్థకత!

పొత్తూరు రాజేంద్రప్రసాద్‌వర్మ

బాగా కోపం వస్తే ఆయన ముఖం ఎలా గుంటుందో చూద్దామని పెళ్ళయిన నుండి నేటి వరకూ నాకు తీరని ముచ్చట మనిషన్న వాడు అన్ని రకాల ఉద్రేకాలకూ లోనయే స్వభావం కలవారవాలని నా అభిప్రాయం కాకుంటే జీవితం చప్పిడి కూడు భుజించడంలా ఉంటుంది ఉద్రేకాలన్నిటినీ జయించేస్తే బ్రతకాల్సింది సంసారిగా కాదు, ఏదో అడవిలోకో, హిమాలయాలకో సన్యాసిగా తపస్విగా పోవడానికి

"జయాదేవిగారూ! రవీంద్రభారతిచేరుకొని కొన్ని నిముషాలయింది"

"చాల్లెండి! కొన్ని క్షణాలు కూడా అవలేదు"

"నాది సీకో వాచి వరల్డ్ ఫేమస్ బ్రాండ్ ఇంతకు ముందు నా సమర్థతను శంకించబోయావు పోనీలే అని ఊరుకున్నాను ఇప్పుడు నా సీకో వాచీనే"

"నేను దిగుతున్నాను, లోపలికి వెళ్ళిపోయిగా కూర్చుంటాను మీ సీకో వాచి సంగతి వాచి రిపేరర్ దగ్గరకు తీసుకు రండి"

"నా వస్తువులమీద నాకు నమ్మకం ఉంది గాని పద!"

"హేయ్ విజయా! వాట్ ఏ ప్లెజెంట్ సర్ప్రైజ్!"

"మేరీ నువ్వా! రేర్ కో యిన్సిడెన్స్, క్రితం క్షణం వరకూ ఏ గురించే ఆలోచిస్తున్నాను"

"థింక్ ఆఫ్ ది డెవిల్"

"ఏయ్ మేరీ! ఈయన వినాయక్‌కదూ?"

"స్యూర్! అయన ఎతుకున్న నాటీ చైల్డ్ జూనియర్ వినాయక్!"

"ఈయన ప్రభాకర్, మావారు ఇక్కడ స్టేట్‌బ్యాంకులో ఆఫీసరు ఈమె మేరీ అని నా స్నేహితురాలండి, ఆయన వినాయక్"

దగ్గరి ద్దరూ మాటల్లో పడి ముందు నడుస్తున్నారు, వెనుగ్గా మేము వాళ్ళని ఫాలో అవుతున్నాం ఉండబట్టలేక అడిగేశాను—

"ఏమీ మేరీ! మనం అఖరిసారిగా కలిసినపుడు వినాయక్‌కు లంగ్ కేన్సర్"

"ఓహ్! దట్ వాజ్ ఎ మిస్టేక్, ఎ షాడో వాజ్ మిస్టేకన్ ఫర్ సేలిగ్నెంట్ గ్రోత్ ఐయామ్ రీయల్లీ లకీ!"

"మరి మీ ఫారెన్‌లో ఉండే బావ"

"సెల్ఫిష్ జంట్లిమన్! అక్కడో అమెరికన్‌ని పెళ్ళి చేసుకుని స్థిరపడిపోయాడు! అందుకే అన్నారు మేరేజస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అని"

"అవును అందుకే జీవనపట్టుకం ఇటు నుంచి చూస్తే అగపడేవీ అటు వాస్తవంగా ఉండకపోవచ్చు!"

"ఏమిటీ! రవిశంకర్ సితార్ ప్రోగ్రామ్‌కు వెళ్ళా అంత ఫిలసాఫికల్‌గా మాట్లాడతావు? వాళ్ళు మరీ ముందైపోయారు, కొంచెం నడకవేగం పెంచు!"

"యూ ఆర్ ది సేమ్ మేరీ! చాలా ఆనందకరమైన రోజే ఇది"

(అయిపోయింది)